60th Year of Publication    వజ్రోత్సవ సంవత్సరం

Regd. No H. ND. 18    విడిప్రతి 50 పైసలు    శుక్రవారం 12-12-1980

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 50

సూటింగులు షర్టింగులకు
మోడరన్‌స్టోర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 849
Rtn. డి. సి. హరిబాబు
లాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# గగ్గోలైన ఆరుపదుల విస్తరణ!

## కొత్తమంత్రులకు ఇళ్లు ఫోన్లు కార్లు కరవు!!

అపూర్వము, అనుపమానము, అపారమైన అంజయ్యగారి అరువదుల మంత్రివర్గం కల్పించిన గగ్గోలు ఇంకా ఏమాత్రం అణగలేదు. హైదరాబాదులోనే కాదు, ఆలిండియాలో కూడా! అంజయ్యగారు సృష్టించిన చరిత్రకు ముక్కుమీద వేలు వేసుకొనని మనిషి లేడంటే నమ్మండి! ఆయన చర్యను దుయ్యబట్టని పత్రిక కూడా లేదు, దేశంలో!

ఈ విషయంలో అంజయ్యగారిని ఏమీ అనుకోవటంలేదు. ఆయన మృదుస్వభావి, మొగమోటి, అనుభవజ్ఞుడు కాదు, రాష్ట్ర రాజకీయాలకు కొత్త, కాపట్యము తెలియదు.... అటువంటి వ్యక్తి అడిగినవారందరికీ మంత్రిపదవులివ్వడానికి ప్రయత్నించడం సహజం. కాని కొండవీటి చాంతాడంత పొడవైన ఈ జాబితాకు ప్రధాని ఇందిరాగాంధీ ఎట్లా అనుమతించిందనేదే అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తున్నది. ఆమె అసలు ఈ జాబితాను చూసిందా? ఆమెకు చూపారా? ఏ మోహమరి! పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ కార్యదర్శి అయిన సత్యనారాయణరావు ఎట్లనో 'మేనేజ్' చేశాడంటారు. పదిహేను ఇరవైకి మించనివ్వవద్దని ఆమె సలహా యిచ్చిందని అంటారు. ఆ సంఖ్య సత్యనారాయణరావుకు కూడా ఆశ్చర్యం కలిగించింటారు. అంటే ముఖ్యమంత్రి స్వతంత్రించారన్నమాట. తనపట్ల ఆమెకు పరిపూర్ణమైన విశ్వాసం వుండటాన్ని, ఆమెకు నచ్చచెప్పుకోవచ్చుననే ధైర్యంతో అంజయ్యగారు స్వతంత్రించి వుండవచ్చు.

మొన్న ఢిల్లీలో జరిగిన ఏ. ఐ. సి. సి. సందర్భంలో ప్రతిఒక్కరికి ఇదే కాలక్షేపమట. 1977 ఎన్నికల్లో దేశమంతా జనతాను ఎన్నుకుంటే, ఆంధ్రులు ఇం. కాం. కు విజయం చేకూర్చినపుడు ఢిల్లీలో టాక్సీ డ్రైవరుకూడా ఏవగింపుగా అడిగేవాడట- నువ్వు ఆంధ్రుడవా అని! ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకూడా అదేరంగానే నవ్వులపాలుగా వుందట. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంజయ్య తమను ఇరుకునపెట్టాడని అన్నారట. దీనివల్ల తమతమ రాష్ట్రాల్లోకూడా విస్తరణకు వొత్తిడి వస్తుందనేది వారి భయం. ఎవరు ఏమి అనుకుంటేనేమి, ఎవరు ఎంత నవ్వుకుంటే ఏమి అంజయ్యగారు విశ్వవిఖ్యాతులయ్యారు!




విస్తరణతో విఖ్యాతుడైపోయిన ముఖ్యమంత్రి

కొత్త మంత్రులపని అవస్థగా వుంది. అకస్మాత్తుగా ఇంతమందికి ఇళ్ళు కావాలంటే ఎక్కడ దొరుకుతాయి? ప్రభుత్వానివే కాదు, ప్రయివేటువయినా సమయానికి ఎక్కడ దొరుకుతాయి? అందువల్ల ప్రస్తుతం మంత్రుల నివాసం ఎం.ఎల్.ఏ.

—కొరవ 6వ పేజీలో

రుచియొక్క నూతన ప్రపంచం!
ఫ్లైట్

20 సిగరెట్లు
★
రు. 1-20




ప్రతి ఫ్లైట్‌లో రుచి
ప్రతి పీల్పులో మజా

బోంబే ట్రేడింగ్ కార్పొరేషన్
21/309 పెద్దబజారు - నెల్లూరు-524001
ఫోన్: 248.

★ గరిష్ట ధర
స్థానిక పన్నుల ననుసరించి

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం Statutory Warning: Cigarette Smoking is Injurious to Health

బి. ఇడి. ల నోటకొట్టి ప్రత్యేక శిక్షణ పేరుతో 60 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాల ఆశ జూపారు: అంతా అయినతర్వాత మొండిచెయ్యి చూపారు!

# నిరుద్యోగులకు ప్రభుత్వమే అన్యాయం చేస్తూంది!

ఒంగోలు
★
మా విలేఖరి

ఏలినవారికెందుకో నిరుద్యోగ సమస్య, రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉద్యోగాల ఖాళీలు ఉన్నసంగతి హఠాత్తుగా జ్ఞప్తికి వచ్చింది. అంతేకాదు, ఈ ఉద్యోగాలలో ఇప్పటికే ఏళ్ళతరబడి ఉద్యోగం వెన్నెల కోసం అలమటిస్తూ, ఆరాటపడుతున్న నిరుద్యోగ పట్టభద్రులను ఇంకేవిధైనా ఏమి మిస్తే బాగుంటుందన్న ఆలోచన కూడా వచ్చింది. రావడమేతడవు, హడావుడిగా ఒక పథకం తయారుచేసి దేశంమీదకు విసిరేశారు. దానికి సర్కారువారు పెట్టిన ముద్దుపేరు. ప్రత్యేక ఉపాధి కల్పనాపథకం.

ఈ పథకంక్రింద పెద్దూళ్ళు తాలూకా, తెగలకు చెందిన అభ్యర్థులను కొందరిని ఎన్నుకొని, వారికి ఆదరాబాదరా ఉపాధ్యాయ శిక్షణయిచ్చి, రాష్ట్రంలోని మూలలా చిన్న బడుల బండిబర్లకు తోలేశారు. దీనిక్రింద మొత్తం 1208 ఖాళీ భర్తీ అయ్యాయి.

ఈపథకంలో ఒక విచిత్రమైన అంశం ఉంది. పథకం ప్రకారం శిక్షణ పొందిన అభ్యర్థులందరినీ వారు పరీక్షలో గట్టెక్కినా, తూలబడినా వారే ఉద్యోగాలలో నియమించాలని ప్రభుత్వం ఆదేశించిందట. వీళ్ళందరికీ ఆయా జిల్లాకలెక్టర్లు ఉపాధి చూపాలి. దానికి తిరుగు వుండకూడదని ఏలినవారి ఆన.

ఉపాధ్యాయవృత్తిలో శిక్షణ పొంది కూడా, ఉద్యోగాలు దొరకక, దక్షిణలు చెల్లించి సాధించుకునే స్తోమతాలేక, అది కార్ల చుట్టూ, వారి ఆఫీసుల చుట్టూ, ఏళ్ళతరబడి ప్రదక్షిణలు చేస్తున్న బి.ఇడి. పట్టభద్రులనుగాలికి వదలి, ఆ వృత్తిలో ఏ అనుభవమూ లేనివారికి ఆదరాబాదరా చదువు చాదిపోని ఉద్యోగాలివ్వాలని, వారికి అది ఒంటబట్టకపోయినావారే ఇవ్వాలని సర్కారు ప్రభువులు సెలవిచ్చిన తీరును మేము తప్పుపట్టబోవడంలేదు. ఐతే, అంత హడావుడిగా ఉపాధ్యాయులను తయారుచేసిన అధికారులు, అంతా అయ్యాక మొండిచేతులు చూపిస్తే- ఆ అభ్యర్థుల గతేమిటన్నదే మా

—కొరవ 11వ పేజీలో



'ముని ఆర్ట్స్' మునికుమార్ కుమార్తె ముని వైజయంతి, మనోహర్ వీరి వివాహం 23వ తేది నెల్లూరులో జరిగింది.

## పెండ్లిండ్లు

శేఖర్

### దేవిరెడ్డి

పెద్దరైతేకాదు, రైతుసహస్యంచే ముందు నిలబడేవ్యక్తి. సేవాశీలా సి, సంస్కారి శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి కుమారుడు అనిల్‌కు; చిత్తూరుజిల్లా పుత్తూర్, స్వీట్సులో 'స్మార్ట్'ని తలదన్నిన 'న్యూట్రిన్' స్థాపక భాగస్థుడు స్వర్గీయ వి. రఘునాథరెడ్డి పుత్రిక ఉషకు గత 28 తేది మద్రాసులో పరిణయం జరిగింది.

ఈసందర్భంలో కోదండరామరెడ్డిగారు 28 తేది నెల్లూరులో కమ్మనివిందు చేశారు.

### గూడూరు పెండ్లి

వ్యక్తిగా సౌమ్యుడు, వ్యాపారిగా విజయుడు అయిన మైకా సంపన్నుడు శ్రీ దొడ్ల నారపరెడ్డి కుమారుడు సుకుమార్; చిత్తూరు ఎస్. పి. శ్రీ పి. వెంకటరమణారెడ్డి కుమార్తె సంధ్య వివాహం గత 20 తేది తిరుచానూరులో జరిగింది.

### ముని ఆర్ట్సు

'కళాభూషణ' అనేది మునికుమార్ విషయంలో సార్థకత చెందే బిరుదమే. దైవదత్తమైన కళద్వారా దనార్జనేకాదు, ఓపినంతగా కళాసేవ చేయడంకూడా ఒక నియమంగా పెట్టుకున్న వ్యక్తి మునికుమార్. ఈ రోజుల్లో పెళ్ళి ఒక భారమైన కార్యం; దానికి కవికళాకారుల సదస్సులు, సన్మానాలు ఏర్పాటుచేసి తద్వారా సంతోషాన్ని సంతృప్తిని పొందగలగడమనేది అరుదైన విషయం. శిల్పకళలోనే కాదు, సద్గుణ ఆచారాలు అన్నిట్లోకూడా మునికుమార్ సాంప్రదాయకుడు. గత వైభవాన్ని తలచుకొని పునర్వైభవాన్ని పొందిపొంగి పరవళ్ళు త్రొక్కే నిత్యవసంతోని, నిజమైన కళాభిమాని మునికుమార్. మనుచరిత్ర అన్నా, సింహపురి చరిత్ర అన్నా అతను పొంగిపోతారు.


ఆ మునికుమార్ మొన్న 23 తేది తన కుమార్తె ముని వైజయంతికి; రైల్వే ఉద్యోగి, విజయవాడ - శ్రీ శ్రీరామకోటి మునుస్వామినాయుడు కుమారుడు మనోహర్‌తో వివాహం జరిపారు.

24 సాయంత్రం 'ఇంద్రప్రస్థ' కళ్యాణ చిత్రాన్ని కళాభిమాని అయిన కలెక్టరు మునిరత్నంచేత ఆవిష్కరింపజేసి; కవులు, పండితులు, కళాకారులు, రచయితలు పదిహేనుకి పైగా సన్మానంజరిపారు అందులో దీపాం, మదుపూరు, జీవితాన్ని నాటక కళకు అంకితం చేసిన విశ్వనాథరెడ్డి, 'పెళ్ళినాటి ప్రమాణాలు' కొండేటి ప్రభృతులున్నారు. ఉత్త కాటన చందనాలుగా కాదు; ప్రక్కనే కవర్లలో కన్నా బాంగ్రీలుకూడా! సగం మర్యాదకాదు, పూర్తి మర్యాద!

—కొరవ 11వ పేజీలో


కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్
వాడని శక్తికి రుజువు.




అందరికన్న నేనే గొప్ప!

20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక సైపుణ్యం: జపాన్ కేకు నేషనల్ దాంకి.
నిర్మాత : ఇండో నేషనల్.

# జిల్లాలో చక్కెర పంపకం గందరగోళంగావుంది!

చక్కెర పంపకంకూడా పెద్దపనేమీ కాదు. గ్రామానికొక డీలర్ను నియమించడం, సకాలానికి చక్కెర అందజేయడం, అది సక్రమంగా పంపిణీ అయ్యేట్లు చూడడం. ఇదికూడా చెయ్యలేని ప్రభుత్వం [illegible] చెప్పండి! ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెక్కుతుందా. అన్నట్లు, పల్లెల్లో చక్కెర పంపకం సక్రమంగా జరిపించలేని ప్రభుత్వం

## పదవ కాన్పులో ముగ్గురు బిడ్డలు!

సూళ్ళూరుపేట సమీపాన అనె[illegible]పూడి గ్రామానికి చెందిన బొమ్మల వెంకట్రామయ్య భార్య వెంకట సుబ్బమ్మ (42) మొన్న 2వ తేదీ ముగ్గురు మగబిడ్డలు పుట్టారు. [illegible] కాన్పులో ముగ్గురు పుట్టడమే [illegible] అనుకుంటే, అది ఆమెకు పదో కాన్పు కావడం వింతల్లో వింత. [illegible]

ముగ్గురు బిడ్డల్లో రెండోవాడు పుట్టినప్పుడే చనిపోయాడు; మిగతా ఇద్దరు, తల్లి క్షేమంగా ఉన్నారు. ఇంతే సంగతులు.

ఏదేదో చేసేస్తానని బీకరాలు పల్కితే నమ్మాలా! నవ్వాలా!

జిల్లాలో చక్కెర పంపకంగూర్చి ఫిర్యాదులులేని రోజంటూ వుండదు; ఫిర్యాదులేని గ్రామమంటూవుండదు. అంత గందరగోళంగా, అస్తవ్యస్తంగావుంది పరిస్థితి. జిల్లాలో మొత్తం 1377 అంగళ్ళ ద్వారా, 760 టన్నుల చక్కెర పంపిణీ చేయిస్తున్నామని అధికారులు చెప్తున్నారు. కానీ పల్లెలకువెళ్ళి విచారిస్తే, ఆ చక్కెరంతా ఏ ఏట్లో కలిసిపోతూందో, ఏ చీకట్లో మాయమైపోతుందో అర్థం కావడంలేదు.

తాలూకా స్థాయిలో డీలర్ల నియామకం, కోటా నిర్ణయం వగైరాలన్నీ రెవిన్యూ

## జిల్లావార్తలు

అధికారులద్వారా జరుగుతున్నాయి. అందులో ప్రతిదీ అవినీతికాండే! డీలర్లను నియమించడంలో పలుకుబడులు, ఒత్తిళ్ళు వగైరాలు సరేసరి అనుకోండి. ఆ విధంగా జరిగే నియామకాలే మేలని [illegible] నియమింపబడిన డీలరు చక్కెర పంపకం సరిగ్గా జరపకపోతే, గ్రామస్తులు అవకాశం దొరికినప్పుడు [illegible] నిలదీసి అడగగలిగారు; అడుగుతానే [illegible] ఆ డీలరుకు కొంతకు కొంతైనా వుంటుంది. కానీ అధికారులే డీలర్లను నియమించడం మాత్రం [illegible] వ్యాపారం అయిపోయింది; రేట్ల ప్రకారం నియామకాలు జరిగిపోతున్నాయి. నియామకం వరకేకాదు: తర్వాత కోటా కేటాయించడంకూడా 'మాకం' ప్రకారం జరిగిపోతూందని ఫిర్యాదులు వస్తున్నాయి. అన్నీ ఫిక్స్‌డ్ రేట్లట. తాలూకాఫీసులు గబ్బుకొడ్తున్నాయి. పల్లెల్లో ఈ చక్కెర వల్ల పార్టీలు, కక్షలు పెరిగిపోతున్నాయి; కొట్లాటలకుకూడా దిగుతున్నారు.

తడలో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులే ఫిర్యాదుచేస్తున్నారు. చక్కెర పంపకం మహా అ[illegible]రగా వుందంటూ! తడలో ఇద్దరు డీలర్లున్నారట. వాళ్ళ జూలై నెలచక్కెర ఆగస్టులో పంపకం చేశారట. అంతే! ఆనాటినుంచి నేటిదాకా చక్కెర ఎట్లా వుంటుందో ఎరుగమండీ. అని వాపోతున్నారా ఉద్యోగులు. డీలర్ల నడిగితే సూళ్ళూరుపేట తాసిల్దారు కోటా ఇవ్వడంలేదని చెప్తారట, తాలూకాఫీసులో విచారిస్తే, కోటా ఎప్పుడో ఇచ్చేశా మంటారట. డీలర్లు తమ కోటాలో ఏదో కొంచెం మిగుల్చుకొని అమ్ముకోవడం మామూలేకానీ, ఈ డీలర్లు హోల్‌సేల్‌గా చీకట్లో అమ్మేసి జనానికి ఉత్తచేతులు చూపు తున్నట్లున్నారు. ఈ డీలర్ల ద్వారా కాకుండా, చౌకడిపోలు ఏర్పాటు చేయించి

—కొరవ 10 పేజీలో

# కొత్త సంవత్సరానికి ఎలక్ట్రిక్ రైళ్ళు!

కొత్త సంవత్సరానికి రైల్వే వాళ్లు మనకు ఎలక్ట్రిక్ రైళ్ళను కానుకగా యివ్వబోతున్నారు. దాదాపు ఐదేళ్ళక్రితం [illegible] విజయవాడ - గూడూరు మధ్య ప్రారంభించిన రైల్వే విద్యుదీకరణ మొన్న 28 తేది నాటికి పూర్తయింది. ఆ సందర్భంగా రైల్వేవాళ్లు 2 తేది మనుబోలు స్టేషన సమీపాన చిన్నసభకూడా జరుపు కున్నారు.

విద్యుదీకరణ ఆ మధ్య చిత్రగుంటదాకా పూర్తి అయి [illegible]; ఇప్పుడు గూడూరుదాకా పూర్తి చేశారు. గూడూరు దాకా సౌత్ సెంట్రల్ రైల్వేవారిది; గూడూరునుండి మద్రాసుదాకా సదరన్ రైల్వేవారిది. అదికూడా పూర్తి అయిపోయింది.

విద్యుదీకరణ పూర్తి అయిన తర్వాత

—కొరవ 10వ పేజీలో




2 తేది మనుబోలువద్ద రైల్వే ఎలక్ట్రిఫికేషన పని పూర్తయిన సందర్భంగా జరిగిన సభలో. మైకుముందు పి. దేవపతి; చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు కె.పి. పడియార్, రైల్వేబోర్డు మెంబరు ఎస్. టి. ఉదేసి, విజయవాడ డివిజనల్ మేనేజర్ [illegible].

## జిల్లా గ్రంధాలయ సంస్థ
### నెల్లూరు.

ఈ దిగువ తెలిపిన వస్తువులు జిల్లా గ్రంధాలయ సంస్థకు సరఫరా చేయుటకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ. నెం. | వస్తువు పేరు | షుమారు రు. | టెండరు డిపాజిట్టు |
|---|---|---|---|
| 1. | పర్నిచరు | 45,000.00 | 1,000.00 |
| 2. | స్టేషనరీ | 5,000.00 | 250.00 |
| 3. | ప్రింటింగు | 3,000.00 | 150.00 |
| 4. | బైండింగు వస్తువులు | 2,000.00 | 100.00 |
| 5. | లైబ్రరీ రిక్విజిట్స్ (టెక్నికల్ స్టేషనరీ) | 5,000.00 | 250.00 |
| 6. | కటింగ్ మిషన్ | 7,500.00 | 375.00 |

టెండరు ఫారములు మరియు సదరు షరత్తులతో సహా పై సుద హరించిన వస్తువులపై ఒక్కొక్క దానికి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయములో రు 5/- లు చెల్లించి పొందవలయును.

సదరు టెండర్లు యీ క్రింది సంతకదారునికి తే 28—12—80 దిసాయంత్రం 4 గంటలలోగా చేరునట్లు పంపవలయును. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు హాజరైన వారి సమక్షములో టెండర్లు తెరువబడును.

మంచినేని శ్రీహరిరావు,
కార్యదర్శి,
జిల్లా గ్రంధాలయ సంస్థ - నెల్లూరు.



## నెల్లూరు రచ్చబండల్లో

విమర్శకుడు

### "మంత్రులొస్తున్నారు జాగ్రత్త!"

పాత మంత్రి, కొత్త మంత్రి ఒకరి వెంట మరొకరు ఆగమేఘాంమీద దూసుకున్నారు వారి కార్యక్రమాలు చూస్తుంటే పొట్టేళ్ళ కీగానటం అప్పుడే ప్రారంభమైందా అనిపిస్తుంది. తొలుత ఎక్సైజ్ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి 17 తేది వస్తున్నాడంటూ మూడుపేజీల కార్యక్రమం వచ్చింది. ఈలోగా రాకపోకల శాఖ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి కార్యక్రమమంటూ ఆకాశ కబురు అందింది. ఒకరు 'అభినందిసన' పెట్టుండే, మరొకరు కరువు పర్యటన ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటాపోటీ మనకు బాగానే వుంటుంది, కానీ అధికారుల అవస్థ చూడి జాలేస్తుంది.

శ్రీ జనార్దనరెడ్డి 12 తేది మధ్యాహ్నం తిరుపతినుంచి వస్తున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జి. వ. హాల్లో కరువుమీద చర్చ. సాయంకాలం 6-30 కు డో. ఛ. అతిథిగృహంలో భారీ ఔత్సవం. భారీ పరిశ్రమల మంత్రికదా. అధికారపదిగారులంటే బున్నారు. తర్వాత రాత్రి వాకాడు, మర్నాడు మద్రాసు, హైదరాబాదు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి 17 తేది ఉదయం హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో దిగుతున్నారు. అప్పటినుంచి నెల్లూరులోనే స్వాగత సత్కారాలు స్వీకరిస్తారు. మర్నాడు జి. వ. హాల్లో అభినందనం. ఉదయం 9 నుంచి సాయంకాలం 6 దాకా ప్రజల వినతులు స్వీకరించడం; అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి పరిష్కరించటం జరుగుతుందట.

19 తేది ఉదయం గూడూరు; మధ్యాహ్నం గూడూరు రాబోకా, చిల్లకూరు, కోటపల్లి, ఓడూరు, మేనూరు. 20 తేది ముత్యాలపాడు, నాందారమ్మపేట, చేడిమాల, తిక్కవరం, చింతవరం, పల్లిపేడు కరివేడు, వెంగోడు, గూడలి; రాత్రికి కోట.

21 తేది గూడూరు, వెమ్మూరు, కండరి కొమ్మినేటూరు, వెంకటగిరి; రాత్రికి నెల్లూరు. 22 తేది కోవూరు, 23 తేది అల్లూరు, 24 తేది సూళ్ళూరుపేట నియోజక వర్గాలలో శాసనసభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని, 24 తేది రాత్రికి గూడూరుకు చేరతారు. 25 తేది నైదాపురం, రాపూరు, వెంకటగిరి; మధ్యాహ్నం మీదట ఓజిలి, మనసాల, కుడుగొండ, గునపాడు, గునపాటు పాళెం, మెట్టు, కొండాపురం, వద్లూరు; 26 తేది తిన్నెలపూడి, తిమ్మానాయుడుపాళెం, వంతివాక, వాకాడు; రాత్రికి గూడూరుచేరి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు. శ్రీనివాసులురెడ్డి మొదటి పర్యటనలోనే గూడూరుతాలూకా మొత్తం చుట్టేసేటట్లుంది. కొత్తకదుకుకదా!

### కాలేజి ఫీజు— కలెక్టరు చొరవ

ఫీజులు రద్దుచెయ్యాలి, బి.సి. హాస్టళ్ళు ఎక్కువచెయ్యాలి అంటూ, 8 తేది కాలేజి విద్యార్థులు క్లాసులు బహిష్కరించి, కలెక్టరాఫీసు ముందు ధర్నా చేశారు. కలెక్టరు శ్రీ టి. మునిరత్నం విద్యార్థి నాయకుల్ని పిలిపించి సంగతేమిటని విచారిస్తే; వాళ్ళు తిరుపుకదా, జీతాలు లేకుండా చెయ్యాలని కోరారు. కలెక్టరు వెంటనే హైదరాబాదుకు ముఖ్యమంత్రి కార్యదర్శికి ఫోన్‌చేసి, సంగతి సందర్భాలన్నీ వివరించి, రెండవ మూడవ టరమ్స్‌కు ఫీజు రద్దుచేయుడానికి అనుమతి పొందారు. ఆ ప్రకారం మర్నాడే జిల్లాలోని కాలేజి లన్నిటికీ ఉత్తర్వులుకూడా పంపారు.

కలెక్టరు మునిరత్నంగారి చొరవ, చాకచక్యం, సమయస్ఫూర్తి వల్ల ఈ సమస్య చిటికెలో పరిష్కారమైపోయింది. లేకపోతే దీన్ని రాజేసి, కాలేజిలన్నిట్నీ సమ్మెకు పురమాయించి ఆందోళన లేవదీసి వుండేవాళ్ళు ఆ ప్రయత్నాన్ని. కలెక్టరు ఆదిమలోనే తుంచివెయ్యడంతో పాటు, విద్యార్థుల కోర్కెకూడా నెరవేర్చగల్గారు.

### ఎస్. పి. ట్రాన్స్‌ఫర్

ఎస్. పి. శ్రీ ఎ. రాములు హైదరాబాదు ఇంటలిజెన్సు బ్యూరోకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మనకింకా ఎవర్నీ వెయ్యలేదు.

శ్రీ రాములు దాదాపు మూడేళ్ళున్నారు. మనజిల్లాలో మంచి అఫీసరని పించుకున్నారు.

### వి. ఆర్. కాలేజి యూనియన్ గొడవలు

వి.ఆర్. కాలేజి విద్యార్థి యూనియన్‌కు 8 తేది ప్రారంభోత్సవమని; ఎస్. వి. యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ వస్తారని, నిరీగాయకులంకదేరికూడా వుంటుందని ఆహ్వానాలు వేశారు. ఆహ్వానాలు వెయ్యడమేకాదు, దడదడలుగా ఆర్భాటకట్టె లైట్లు పెరిగింది, పెద్ద ఆర్భాటంచేశారు. తీరా చూడబోతే సభ రద్దయిందన్నారు. సాయంకాలం ఐదుగంటలకు సభజరగాలి, 3 గంటలకు రద్దయినట్లు ప్రకటించారు.

—కొరవ 8వ పేజీలో



26 తేది నెల్లూరు బార్ అసోసియేషన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అల్లాడి కుప్పుస్వామిగార్ని ఏ. సి. రెడ్డి ట్రస్టు తరఫున సన్మానించిన సభలో. అడిషనల్ జిల్లా జడ్జి పీరన్న, గవర్నమెంట్ ప్లీడర్ గునుపాటి ఆదిశేషారెడ్డి, జస్టిస్ కుప్పుస్వామి, ఏ. సి. రెడ్డి, జిల్లాజడ్జి ఎ. సంజీవరావు, వెనుక నిల్చునివున్నది లాయరు ఏ. అమరనాథ్ రెడ్డి.

ADMNS, GOINGON FOR '81 EXAMS !

★ A·M·I·E· (Sec. A) ★ I·I·T· (JEE)

★ B·E· entr. ★ INTER· B.SC·

BETTER JOIN EARLY,

**Sri Vani Tutorial**

College, 21-46, Balaji Nagar, NELLORE.

(Prinicipal : D. V. RAU, M. A., M. Sc.)

**Horsley Hills School**

(HORSLEY HILLS (P. O.) CHITTOOR Dist. A P.)

**ADMISSIONS**

The School is a residential co-educational one runs on public school lines affiliated to I.C.S.E. Council New Delhi. There will be few admissions into Classes I to IV during the term starting January 1981. For particulars please contact.

JUSTINE ANTONY
Principal.

విక్రమకేసరి వీరవిహారం

సింహపురి అభ్యుదయసోపానం-

శ్రీనివాసులురెడ్డి మంత్రిత్వం.



-డాక్టరు చిట్టమూరు మధుసూదనరెడ్డి,
మనుబోలు



# ఈ రోజున, ఆంధ్రుల గొప్ప భోజనం గొప్ప భోజన శాలలో లభిస్తోంది.

# అమరావతి

14-12-1980 న ప్రారంభమయింది. మద్రాసులో, తెలుగువారి మాంసాహార వంటకాలలో ప్రత్యేకమైనవి అందించే గొప్ప భోజనశాల.
ఆదరణలో ఏమాత్రమూ ఆలస్యం వుండదు.
పూర్తిగా ఎయిర్ కండిషన్డ్.

ఆంధ్రుల భోజనమంటే మనసుపడే మీరు చురుకుతనం లోపించిన భోజన శాలలంటే అసహ్యించుకుంటున్నారా? మీ సమస్య తీరింది! అత్యుత్తమమైన ఆంధ్రుల భోజనం లభించే అత్యుత్తమమైన భోజనశాల మద్రాసులో ప్రారంభమయింది. ఆంధ్ర సాంప్రదాయం ప్రకారం అరటి ఆకులలో వడ్డన జరుగుతుంది. పూర్తిగా ఎయిర్ కండిషన్డ్. అలంకరణలో ప్రతిఫలిస్తాయి భోగభాగ్యాలు. ఆదరణలో ఆలస్యం వుండదు. అయినా అందుబాటులో వున్న ధరలు. ప్రత్యేకమైన మాంసాహార వంటకాలెన్నిటినుంచో మీకు కావలసినవి తీసుకోవచ్చు. అంతేకాక చెప్పుకోదగినన్ని శాకాహార వంటకాలు కూడా లభిస్తాయి.

అతి తక్కువ ధరలకి మీకు ఎన్ని లభిస్తాయో చూడండి.

| | | |
|---|---|---|
| భోజనం | రూ. | 6.00 |
| చికెన్ బిరియానీ | రూ. | 7.00 |
| మటన్ బిరియానీ | రూ. | 7.00 |
| మటన్ కర్రీ | రూ. | 6.00 |
| మటన్ కూర్మా | రూ. | 6.00 |
| మటన్ రోస్ట్ | రూ. | 6.00 |
| మటన్ ఫ్రై | రూ. | 5.00 |
| చికెన్ కర్రీ | రూ. | 6.00 |
| చికెన్ ఫ్రై | రూ. | 5.50 |
| చికెన్ కూర్మా | రూ. | 5.50 |
| చికెన్ రోస్ట్ | రూ. | 6.00 |
| చికెన్ జాయింట్ (½ చికెన్) | రూ. | 12.00 |
| ప్రాన్ కర్రీ | రూ. | 6.00 |
| ప్రాన్ మసాలా | రూ. | 6.00 |
| ప్రాన్ ఫ్రై | రూ. | 6.50 |
| ఫిష్ కర్రీ | రూ. | 4.00 |
| ఫిష్ ఫ్రై | రూ. | 3.00 |
| పరోటా | రూ. | 1.00 |
| చపాతి | రూ. | 1.00 |
| పాయ | రూ. | 6.00 |

శాకాహార వంటకాలు లభిస్తాయి.



ఆంధ్రుల భోజనం అంటే

## అమరావతి

పగలు, రాత్రి భోజనాలకి వీలుగా వారానికి ఏడు రోజులు తెరచే వుంటుంది.
పగలు: 11 గం॥ నుంచి మధ్యాహ్నం 3 గం॥ వరకు రాత్రి: 7 గం॥ నుంచి 11 గం॥ వరకు

**అమరావతి**
1, కెథెడ్రల్ రోడ్, మద్రాసు 600 086 (మ్యూజిక్ అకాడమీకి ఎదురుగా)

# ఉత్తరక్రియలు



చివుకుల
వెంకటశేషమ్మ

8-12-1980 తేది
స్వర్గస్తురాలైనది.

16-12-1980, 17-12-1980 తేదులలో
కర్మక్రతువులు, వైకుంఠ సమారాధన జరుపబడును.
గాన తెలుపడమైనది.

సి. వి. నరసింహం [భర్త]
అడ్వకేటు

సి. వెంకటేశ్వర్లు. సి. గోపాలకృష్ణమూర్తి.
సి. మాలకొండయ్య (అడ్వకేటు), సి. ప్రభాకర్ [కుమారులు]



# ఆహ్వానము

నెల్లూరు టవును మూలపేటలో వేంచేసి యుండు శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి దేవస్థానమునకు సంబంధించిన కోనేరులో 18-12-80 తేది గురువారము ముక్కోటి ఏకాదశి పర్వదినమున సాయంకాలం 6 గంటలకు విద్యుద్దీపాలంకరణ, బాణసంచా వేడుకలతో శ్రీవార్ల తెప్ప ఉత్సవము అతివైభవముగా జరుపబడును. కావున యావన్మంది విచ్చేసి పదరు తెప్ప ఉత్సవమును తిలకించి ఆనందించవలసినదిగా కోరుచున్నాము.

— ధర్మకర్తల మండలి —

శ్రీ పులిం వెంకటకృష్ణారెడ్డిగారు (ఛేర్మన్)
శ్రీ ఆయితా వెంకటశేషయ్యగారు ట్రస్టీ
శ్రీ గమిడి రమణయ్యగారు ,,
శ్రీ జలకం వెంకటనారాయణమూర్తిగారు ,,
శ్రీ కందుకూరి సుబ్రహ్మణ్యంగారు ,,
శ్రీమతి వేమిరెడ్డి గిరిజమ్మగారు ,,
శ్రీ మాచవోలు వెంకటసుబ్బయ్యగారు ,,

ఎ. యల్. నరసింహయ్య,
కార్యనిర్వాహణాధికారి.


# అసెంబ్లీ సమావేశంలోగా సహకార సంస్థలు, అనంతరం పంచాయతీలకు ఎన్నికలు?

[మొదటి పేజీ తరువాయి]

క్వార్టర్సు; స్టాఫ్ క్వార్టర్సు వున్నవారి పరిస్థితి కొంత నయం; కొందరు సింగిల్ రూములో నే సర్దుకోవలసి వస్తున్నది. కొత్త మంత్రులు ఎందరున్న జనంతో ఎం. ఎల్. ఎ. క్వార్టర్సు కోలాహలంగా వున్నాయి. కొత్త మంత్రులకు కార్లులేవు; ఫోన్లులేవు. ప్రైవేట్ కార్లను పెరిగి వీరికి సర్దుబాటు చేయబడుతున్నాయట. సెక్రెటేరియట్‌లో వీరికి గదులు మాత్రం ఎక్కడివి? ఎల్. డి. ఏ. వుండవలసిన గదులలో మంత్రుల కార్యకలాపాలు నిర్వర్తించవలసివస్తున్నది. అసలు మంత్రులందరి పేర్లు, వారి శాఖలు ఏకరువు పెట్టమంటే ముఖ్యమంత్రి అయినా చెప్పగలడా అనేది సందేహం!

వసతుల సంగతి ఇట్లా వుంటే, పోర్టు ఫోలియో విషయం మరీ చిక్కుగా తయారైంది. ఒక్కో మంత్రికి ఒక్కో శాఖ - అంటే, ఒక్కో స్టేట్ మంత్రిని - కేటాయించారు ముఖ్యమంత్రి. ఎవరి అధికారాలు ఏమిటీ అనేది పెద్ద పేచీవ్యవహారమై పోయింది. అది చివరకు సిగపట్లకు దారితీసినా ఆశ్చర్యం లేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఒక క్యాబినెట్ మంత్రి ముఖ్యమంత్రిని హెచ్చరించాడట- కొందరికి లేని శాఖను నాకు తగిలించావా అని! అంతే, వెంటనే ఆ శాఖను ఇంకొకరికి తగిలించబడింది. 'మంద'గా జరిగిన మంత్రివర్గ విస్తరణ ఈ విధంగా అనేక సమస్యలకు, చిక్కులకు కారణమవుతున్నది. అందుకే 'బ్లిట్జ్' వంటి ఆంగ్ల వారపత్రికలు 'ఈ జెంబో మంత్రివర్గం ఎప్పుడు కూలిపోతుందో!' అంటున్నాయి.

○ ○ ○

మరొక విస్తరణ వుంటుందా అంటే చెప్పలేమని ముఖ్యమంత్రే చెప్పారు, ఇద్దరు లేక ముగ్గురు సిద్ధంగా వున్నట్లు. ఒకటో రెండో పుంతవచ్చునన్నారు. అవి ఇప్పుడిళ్లకు కేటాయింపబడతాయని కూడా చెప్పారు. అసలైతే మంచి శిఖకావేసరికి, కానవ సర్వులలో ఆశ మరింత పెరిగిపోయింది. గట్టిగా అడిగితే కాదనలేదనే విశ్వాసంతో, ఒత్తిడులు కూడా తీవ్రంగానే వున్నట్లున్నాయి. విస్తరణ అనేది వుంటే ఇద్దరిని కాకుండా పదకొండుమందిని తీసుకోవచ్చునని వుకారు. అట్లయినా ఆయన చిక్కు ఎంతవరకు తీరుతుంది. కాని కొందరి నమ్మకం హైకమాండు విస్తరణకు ఇంక ఎంత మాత్రం అంగీకరించబోదని. ఇప్పటివరకు ముఖ్యమంత్రే మాట చెల్లించుకున్నారు. మూడవసారిమాత్రం ఎట్లా చెల్లించుకుంటారో చూడాలి!

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు ప్రారంభమవుతాయి! ఎన్ని రోజులు జరుగుతాయి! ఫిబ్రవరి ఆఖరువారంలో జరగవచ్చునని. పూర్తి బడ్జెట్ కాకుండా, 'ఓట్ ఆన్ అకౌంటు' తీసుకొని వాయిదా వేయుచుండవచ్చునని ఒకవార్త. అంటే బడ్జెట్ సమావేశం పూర్తికాలం వుండదన్నమాట. అట్లా ఎందుకు చేస్తున్నారో మరి!

○ ○ ○

శాసనసభ సమావేశాలకు ముందు సహకార సంస్థలన్నిటికీ ఎన్నికలు జరపగలమంటున్నారట సహకారమంత్రి అమరనాథరెడ్డి. అంటే ఫిబ్రవరిలోగా అవి జరిగిపోతాయన్నమాట. శాసనసభ సమావేశాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారట. ఏప్రెల్ వరకు సెన్సెస్ కార్యక్రమం వుండటంవల్ల, ఆ తర్వాతే జరగవలసి వుంటుంది. ఇవి ఇప్పటి ఆలోచనలు. ఎన్నికలు జరిగినప్పుడుగదా నమ్మకోవాలి!

○ ○ ○

హైదరాబాదులో వడంతిరూపంలో విని పిస్తున్న ఒకే ముఖ్యమైన వార్త- ప్రతి శాఖాంగం రిటైర్‌మెంటు వయస్సు మళ్ళీ 55 గా నిర్ణయించబడవచ్చుననేది. ఈ సమస్య న్యాయశాఖ పరిశీలనలో వున్నదని. ఆర్డినెన్సు రూపంలో అమలుకు రావచ్చునని వదంతి. అసలు ఏనాటికైనా ఇదే గొడవగావుంది; ఇప్పుడే ఈ మార్పుకూడా తెస్తారా! ★


కర్నూలు డి॥ మునసబు కోర్టులో
**O.S No. 487/1980**

రాయలసీమ గ్రామీణ బ్యాంకు కడప సన్నూరు బ్రాంచి బ్యాంకు మ్యానేజరు -వాది

Vs.

1. షేక్ మౌలాలి, ఖదీవక్కీర సాహెబ్ కుమారుడు, జిరాయితి, సాకిన్, సన్నూరు కర్నూలు తాలూకా
2. బోయపల్లి సంజీవరెడ్డి -ప్రతివాదులు

యీ నెంబరులోని వాది బ్యాంకువారికి ప్రతివాదులు యియ్యవలసిన రూ. 606-25లు రాబట్టుకొనుటకై దావా దాఖలు చేసినారు. 1 వ ప్రతివాది ఆయన సీకు ఏమైనా ఆక్షేపణలున్నయెడల 29-12-80 తేదిన ఉదయం 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీపై ఏకపక్షముగా విచారించి దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-ఎస్. శ్రీనివాసాచార్,
వాది అడ్వకేటు.



# షాపు రూములు అద్దెకు

నెల్లూరు టవును కనకమహలు సమీపంలో డాక్టర్ ప్రభాకరరావుగారి హాస్పిటల్ ప్రక్కన ఇది వరకు హిందుస్తాన్ మెటల్ వర్క్సు ఉన్న చోటులో 14 షాపు రూములు కట్టుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. కావలసినవారు ముందుగా ఈ క్రింది అడ్రసులో మాట్లాడి ఏర్పాటు చేసుకొనవచ్చును.

ఉదయము 10 నుంచి రాత్రి 8 గంటల వరకు

మినీ మహారాజ
రేడియో & ఎలక్ట్రికల్స్ సెంటర్
జొన్నలగడ్డవారివీధి
కనకమహల్ దగ్గర - నెల్లూరు.



PHONE: 76164.

# HOTEL NaVayuga

(AIR CONDITIONED MEALS HOTEL)

OPP NEW WOODLANDS, MYLAPORE, MADRAS-600004.

పలురకములైన వంటలతో
పరిశుభ్రమైన మాంసాహార భోజనశాల



నవయుగ:-
రుచికి, శుచికి ప్రసిద్ధిగాంచినది.

నవయుగ:-
చిరకాలంగా
మీ ఆదరాభిమానాలు పొందినది.

# కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త

## శతదినోత్సవ సంబరం

80' డిసెంబరు 14 తేది ఉదయం 10-00 గంటలకు
నెల్లూరు, కావేరి థియేటర్లో జరుగుతుంది.

## డాక్టర్ భానుమతీరామకృష్ణ

అధ్యక్షిస్తారు.

## శ్రీ కృష్ణ

మొమెంటోలు ప్రదానంచేస్తారు.

## శ్రీ ఆరుద్ర

వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు.

ఈ నూరు రోజుల పండుగకు "కోడళ్లొస్తున్నారు జాగ్రత్త" నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక నిర్మాతలతోపాటు, సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేస్తారు.

## సినిమా ప్రపంచంలో ఇదొక మహత్తర ఘట్టం
## సింహపురి చరిత్రలో ఇదొక మరపురాని సంఘటన

ఈ శుభసందర్భంలో
ఆహ్వానితులందరకూ
ఇది ప్రత్యేకాహ్వానం.

## రాఘవ సినీ కాంప్లెక్స్

(కృష్ణ, కావేరి, కల్యాణి)
నెల్లూరు.

శంకరాభరణం నుంచి వంశవృక్షం దాకా

# ఈ జయాపజయాలకు బాధ్యత ఎవరిది?

ఒకటి శంకరాభరణం!
రెండవది వంశవృక్షం!!
రెండూ అనన్య సామాన్యమైన కళా ఖండాలే!
రెండు చిత్రాల దర్శకులు అసమాన మేధావులే!
రెండుచిత్రాల్లోనూ సామాజిక చింతన, పునర్మూల్యాంకనం వున్నాయి!
శంకరాభరణం శంకరశాస్త్రిగాను, మహోపాధ్యాయ బృందావనం శ్రీనివాసాచార్యులుగాను. రెండూ చిత్రాల కథానాయకుడు జె.వి. సోమయాజులే!

బృందావనం
శంకరశాస్త్రి

రెండిట్లోను చక్కని తారాగణం వుంది: వేర్వేరు స్థాయిలైనా సాంకేతిక విలువలు వున్నాయి.

రెండు చిత్రాలను పేరెన్నికగన్న రెండు పెద్ద సంస్థలు పంపిణీ చేశాయి.

కాని, ఒకటి సూపర్ హిట్, మరొకటి సూపర్ ఫ్లాప్! ఏమిటీ వైపరీత్యం!

° ° °

సినిమాపరిశ్రమ చాల చిత్రమైన పరిశ్రమ. ఇక్కడ తెల్లటివన్నీ పాలూ, నల్లటివన్నీ నీళ్లూ. ఈ పరిశ్రమలో క్రమశిక్షణలాగా కనిపించే అక్రమశిక్షణ చాలాయెక్కువ. ఫలానా అంటూ నియమాలేమీ లేవు. ఒకరోజున న్యాయం అయింది ఆ మర్నాటికి అన్యాయం అవుతుంది. ఒకరోజున సూపర్ హిట్టయినది మరునాటికి ఆట్టర్ ఫ్లాప్ అవుతుంది.

ఈ వాతావరణంలో "శంకరాభరణం" చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులే "వంశవృక్షం" చిత్రాన్ని తిరస్కరించారంటే, నిజానికి అది ఆశ్చర్యం కాకూడదు!

ఇందులో పరిశీలించవలసిన అంశం ఒకటే. "వంశవృక్షం" పరాజయానికి దర్శకుని బాధ్యత ఎంత? "శంకరాభరణం" విజయానికి దర్శకుని బాధ్యత ఎంత? ఒక్క మాటలో చెప్పాలంటే ఈ జయాపజయాలకు యిద్దరూ కారణం కాదు. కేవలం పరిస్థితులే.

"శంకరాభరణం" విడుదల నాటికి సరిగ్గా అలాంటి చిత్రం కోసం తెలుగుదేశం ఎదురుచూస్తూంది. అంతవరకు రకరకాల మసాలా చిత్రాలతో విసిగిపోయిన ప్రేక్షకులకు "శంకరాభరణం" ఒక రిలీఫ్ మాత్రమే ఇలా మధ్యమధ్య "రిలీఫ్" గా వచ్చి విజయవంతమైన చిత్రాలు మరి కొన్ని వున్నాయి. ఉదాహరణకు ముత్యాల ముగ్గు, సిరిసిరి మువ్వ, వియ్యాలవారి కయ్యాలు, ఏకలవ్యుని మేడ, అంతకుముందు రోజుల్లో మూగమనసులు, శారద వంటివి చాలా వున్నాయి. "శంకరాభరణం" విడుదల సమయంలో, దీనికి బదులు "వంశవృక్షం" విడుదలయివుంటే... బహుశా "వంశవృక్షం" కూడా మరో శంకరాభరణం అయివుండేదేమో! అలాగే మరో నాలుగైదు యిలాంటి చిత్రాలు వచ్చాక మళ్ళీ "శంకరాభరణం" విడుదల చేస్తే, యిదమిత్థంగా ఏమీ చెప్పలేం. ఫలితం ఏమయినా కావచ్చు!

శంకరాభరణంలో ఆనాడు నటించిన సోమయాజులు అప్పటి తెలుగు ప్రేక్షకులకు కొత్త, పైగా సర్‌ప్రైజ్ ఎలిమెంటూ! కాని 'వంశవృక్షం' సోమయాజులు

—కొరవ 11వ పేజీలో

# అసలు సినిమా అంటే ఏమిటో తెలిస్తే...!

అసలు 'సినిమా' అంటే ఏమిటో తెలిస్తే తర్వాత మంచి సినిమా అన్న దెల్లా వుంటుందో - ఎల్లా వుండాలో - అర్థమవుతుంది. సినిమాల్లో 'మంచి' యేదో తెలియకపోతే, 'చెడు' యేమిటో అంతుబట్టదు. అప్పుడు చెడునే మంచిగా పొరబడటం, చెడుని పైచేయి అయి మంచి మరుగున పడటం సహజం. ఇప్పుడు జరుగుతూంది అదే!

అందుచేత సినిమాకు సంబంధించిన మౌలిక స్వభావ స్వరూపాలు, ఇతివృత్తం, సన్నివేశ చిత్రీకరణ, సాంకేతిక విషయాల్లోని రహస్యాలు వగైరాలను మలికి గ్రహించేందుకు "ఫిల్మ్ అప్రిసియేషన్ కోర్సు" లంటూ పాశ్చాత్యదేశాల్లో నిర్వహిస్తుంటారు. ఆ మాదిరిగా పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్ లోనూ అనుసరిస్తున్నారు.

నెల్లూరులో
ఫిలిం అప్రిసియేషన్
కోర్సు

ఇన్‌స్టిట్యూట్ లో మాత్రమే కాకుండా, అక్కడక్కడా ఫిల్మ్ సొసైటీలు వగైరాల ద్వారా ఈ అప్రిసియేషన్ కోర్సు

—కొరవ 11 వ పేజీలో

# పాపారాయుడు తర్వాత పదిహేను!

"పాపారాయుడు తర్వాత పెద్దాయన పదిహేను చేశారట"
"ఆయనేం చేయలేదు, ఆ చేసిందేదో ప్రొడ్యూసర్లే."
"ఆయన వెంకకపోతే, వీళ్ళు తేజ అంత అవసరం?"
"అవసరం ఎవరికైనా కాసీయుంది అంతే మాత్రం పదిహేనే."
—అన్న రకరకాల వదంతులు, విమర్శలు మద్రాసు సినీవర్గాలలో వినిపిస్తున్నాయి. ఇవిఎన్ టి.ఆర్. గురించేనని యీపాటికి పాఠకులు గ్రహించేవుంటారు. ఆ పదిహేను ఏమిటన్నది విశ్లేషించం. ఇన్‌కంటాక్స్‌వారు పొంచిపొంచి చూస్తున్నారు అమూలం!

సినిమే "పాపారాయుడు" బాగా విజయవంతం అయింది. అడవిరాముడు, వేటగాడు చిత్రాల స్థాయిని కమర్షియల్‌గా అధిగమించటమేగాక, ఎన్. టి. రామారావుకు గత పదేళ్ళకాలంలో రానంత మంచిపేరు "పాపారాయుడు" తెచ్చిపెట్టాడు. ఆమాటకొస్తే పాపారాయుడు ఒక్కడేకాదు, ఆ పాత్రలో దాగివున్న దాసరికూడా ఈ విజయానికి కారణభూతుడే.

రాముడితో అదే అంతె రెండుకో, మూడుకో దిగిందా-దిగదు. ఇది సినీపరిశ్రమ. మనం మన విజయాలగురించే చిత్రీగుతుంటాం. కాని, మన అపజయాలతో అంతవరకు బాగానే వుంది. పాపారాయుడితో అంతె పదిహేనుకు పెళ్ళిందిమనకేం సంబంధంలేదు. హిట్ అన్నీ మనవి! ఫ్లాప్‌కు కారణం మనంకాదు. ఆ తర్వాత విడుదలయిన వరదా బలిపశువుల్లాంటి డైరెక్టరూ, నిర్మాత, సంగీతదర్శకుడు, కథకుడు, డిస్ట్రిబ్యూటరూ-వీళ్లెవరు కాకపోతే ప్రేక్షకులు రెడీగా వుంటారు.

ఈ అంతెం గారడీ చేస్తున్నది ఒక్క 'పెద్దాయనే'కాదు. పరిశ్రమలోని అన్ని వర్గాలవారల్లోను యీ Grabbing

-కొరవ 11 వ పేజీలో

రూ. 200 లతో పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను ప్రారంభించండి!

గెలిచిన లక్షల రూపాయలతో బహుమతులు. సంవత్సరములో రెండు సార్లు డ్రా. 22232 బహుమతులు. బహుమతుల మొత్తము రూ 41 లక్షలు. ఈ రోజే ఖాతా ప్రారంభించండి. అదృష్టం మిమ్ము వరిస్తుంది.

వివరములకు :- మీ సమీపములోని పోస్టాఫీసు లేదా జిల్లా సేవింగ్స్ ఆఫీసరు, నెల్లూరు. ఫోన్: 2306
- నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్, నెల్లూరు.



16-11-80 తేది హైదరాబాదు గాంధి జ్ఞాన మందిరంలో జరిగిన "ఆల్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్" వారి సభలో ముఖ్యమంత్రి శ్రీ టి అంజయ్యగారికి, హోటల్ శ్రీదేవి ప్రొప్రయిటర్ పద్మేటి సుందరరామిరెడ్డిగారు రాష్ట్ర క్షామనివారణ నిధికి 10 వేల రూపాయలు అందజేస్తున్నారు.

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
○ మన్నికైనవి
○ వాతావరణంవలన చెక్కు చెదరనివి
○ అగ్నిని నిరోధించగలవి
○ చౌకా అయినవి
హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

దేవిశెట్టి నమ్మలవార్ శెట్టి (నెల్లూరు జిల్లా)
ఎ. వెంకటేశ్వరులు అండ్ సన్స్ (నెల్లూరు 524 001)
రావు అండ్ కుమార్ (నెల్లూరు 524 001)
సప్తాద్రి ఏజన్సీస్ (నెల్లూరు 524 002)
ఎమ్. రామకృష్ణ రెడ్డి (నెల్లూరు జిల్లా)
టంగుటూరు గురవయ్య అండ్ కంపెని (నెల్లూరు జిల్లా)
లక్ష్మి ఐరన్ కంపెని (నెల్లూరు)
పక్కిచెర్ల వీరయ్య (నెల్లూరు)
రహీమ్ టింబర్ డిపో (నెల్లూరు జిల్లా)
6010

# జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

చక్కెర పంపకం జరిపించండి ప్రభో అని వాళ్ళు మొరపెట్టుకొంటున్నారు.

సూళ్ళూరుపేట తాలూకాలో చక్కెర కోటా నిర్ణయించటంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని మరొకరు కూడా రాస్తున్నారు. మామూలుగా యిచ్చే కోటాను సగానికి తగ్గించారట అందువల్ల పల్లెల్లో చక్కెరపంపకం తగ్గిపోయింది. అదేమని డీలర్లనడిగితే, 'మమ్మల్నేం చేయమంటారండీ! మాకు కోటా తగ్గించేశారు. పైగా కోటా పెంచమని అడిగితే, బస్తాకు రు 300 లు కక్కమంటున్నారు.' అని చెప్తున్నారట. ఈవిషయమై ఇటీవల కొందరు యువకులు హైదరాబాదుకు కూడా ఫిర్యాదు చేశారట.

పొదలకూరుతాలూకాలో కూడా చక్కెర పంపకం గలభాగావుంది. నాగులవెల్లటూరుకు నల్గురు డీలర్లట. ఒక డీలరుకు కోటా తగ్గించటం, ఇంకొక డీలరుకు ఎక్కించటం. ఇదీ వరుస. తగ్గించడం, ఎక్కించటం ఎందుకు జరుగుతున్నాయో సులభంగా వూహించుకోవచ్చు.

డీలర్ల నియామకం, కోటా కేటాయింపుల్లో యింత అవినీతి జరుగుతుంటే, ఇక పంపకం మాత్రం ఎట్లా న్యాయంగా, నిజాయితీగా జరుగుతుంది? తాలూకాఫీసుల్లో అన్నిస్థాయిల్లో ముడుపులు చెల్లించుకోనిదే, ఇక చక్కెర న్యాయంగా పంపిణీ చెయ్యడమంటే డీలరు నెత్తిన గుడ్డవేసుకుపోవడమే.

చక్కెర పంపకం గ్రామాల్లో అలజడికి ఆందోళనకు దారితీస్తోంది. మొన్న 29 తేదీన కావలి తాలూకా, బోగోలులో చక్కెర దొంగతనంగా కొనుక్కొని పోతుండిన నెల్లూరు మిఠాయి వ్యాపారుల నిద్దర్ని గ్రామస్థులు పట్టుకొని, కావలి ఆర్. డి. ఓ కి ఫిర్యాదు చేశారట. ఆర్. డి. ఓ. అప్పటికప్పుడు బోగోలు వచ్చి, గ్రామస్థులందరి యెదుట విచారణ జరిపారట.

ఇక అదే మార్గమేమోననిపిస్తోంది. గ్రామాల్లో చక్కెర పంపకం అవినీతిని అరికట్టడానికి గ్రామస్థులే పూనుకోవల్సి వస్తుంది, వాళ్ళే నేరస్థులకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుంది. అదే డీలర్ల అవినీతికి తగినమందు; అయితే అధికారుల అవినీతికి.... దేవుడే దిక్కు!

## గ్రామాధికార్ల సభ

ఆంధ్రరాష్ట్ర కేంద్ర కార్యాలయ గ్రామాల, గ్రామాధికారుల సంఘం డిసెంబరు 19, 20, 21 తేదులలో నెల్లూరులో రాష్ట్ర మహాసభలు జరుపుతున్నది. క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ హాల్లో జరిగే ఈ సభలకు రాష్ట్ర మంత్రులు, [illegible] ఘనంగా వస్తారట. సంఘం అధ్యక్షుడు శ్రీ బిక్కాదాసు ఆదర్శి పిలుస్తున్నారు.

## వల్లూరు చెరువు నిండ లేదు

జిల్లాలోని చెరువులన్నీ పూర్తిగా నిండాయని ఒక ప్రశ్నకు పి. డబ్ల్యు. డి. అధికారులు పరిహారం చేస్తుంటే, అంతా వట్టిదని గ్రామాలనుంచి అసంఖ్యాకంగా పౌరులు తెలియజేస్తున్నారు.

నెల్లూరు తాలూకా, వల్లూరు చెరువు ఇందుకొక ఉదాహరణ. పూర్తిగా నిండే మాట దేవుడెరుగు, కనీసం సగం కూడా నీరురాలేదని శ్రీ వల్లూరు దశరథరామయ్య తెలుపుతున్నారు. చెరువులో నీళ్ళులేవు. మళ్ళీ వానలేదు. ప్రభుత్వం ఆదుకోకపోతే మాగతి ఏమిటని ప్రశ్నిస్తున్నారు, జవాబు చెప్పండి!

## ఎలక్ట్రిక్ రైళ్లు

(5 వ పేజీ తరువాయి)

కట్టుబట్టా వగైరా పనిముట్లన్నిటినీ తన్ని దోసి తగలబెట్టడం - దీన్ని రైల్వే పరిభాషలో 'క్యాంప్ ఫైర్' అంటారట. రైల్వే వాళ్ళకొక ఆనవాయితీ అట. ఆ క్యాంప్ ఫైర్‌ను మనుబోలులో జరుపుకొన్నారు.

సభను విజయవాడ డివిజనల్ మేనేజరు శ్రీ ఇబ్బల్‌దారి అధ్యక్షించారు; రైల్వే బోర్డు సలహాదారుడు శ్రీ ఎస్. టి. ఒబెరె ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ విద్యుదీకరణకు 40 కోట్లు అయ్యిందని, దీనివల్ల 25శాతం బొగ్గు కిలోలాయిలు మిగుల్తాయని, సకాలంలో నిధులు, వస్తుసామగ్రి అందివుంటే ఈపని ఇంకాముందే పూర్తయి వుండేదని అన్నారు. ఈ విద్యుదీకరణలో నిర్విరామంగా పనిచేసిన ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ కె. పి. వరియార్ను; కార్మికులను క్రమశిక్షణతో పనిచేయించి, సమర్థవంతంగా పనిచేయించిన నెల్లూరు రైల్వే ఎలక్ట్రిఫికేషన్ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎస్. కోటీశ్వరరావును వక్తలందరూ అభినందించారు. అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ కె. ఎం. అనంతాచ్వార్ [illegible] వరియార్‌గారు 'క్యాంప్ ఫైర్' వెలిగించారు; అధికారులు, కార్మికులు ఆనందంతో కోలాటం ఆడి సంబరం జరుపుకున్నారు.

ఎలక్ట్రిక్ రైళ్ళు వస్తున్నాయంటే సంతోషంగానే వుంది. వాటివల్ల రైలు ప్రయాణం సుఖంగా వుంటుందేమోగాని, మరి కాస్త వేగంగాకూడా జరుగుతుంది. ఈ రైళ్ళకోసం ప్రత్యేకంగా నాలుగు ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్లు నిర్మించారు; కరెంటు సప్లై ఏలోటూ వుండదు. అందువల్ల మధ్యలో కరెంటుపోయి రైళ్ళాగిపోతాయనే భయం అక్కర్లేదు. ఇప్పుడున్న రైళ్ళనే ఎలక్ట్రిక్ ఇంజన్లు తిప్పుతాయి. ఐతే అన్నిరైళ్ళూ కనీసం ముఖ్యమైన స్టేషన్లలోనైనా ఆగేట్లు చేస్తేగాని ఈ ఎలక్ట్రిక్ రైళ్ళ సౌకర్యం అందరికీ అందుబాటుకాదు. ★

## నెల్లూరు సినిమాలు

| | | |
|---|---|---|
| కృష్ణ | : | ఖుర్బాని |
| కావేరి | : | సర్దార్ పాపారాయుడు |
| కల్యాణి | : | కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త |
| వెంకటేశ్వర | : | మొగుడుకావాలి |
| లీలామహల్ | : | స్వప్న |
| అనిత | : | ప్యారా దుష్మన్ |
| న్యూటాకీస్ | : | అల్లరి బావ |
| శ్రీనివాస్ | : | పరశురాముడు |
| రాధ | : | సంకల్పం |
| మాధవ్ | : | మానవుడు-మహనీయుడు |
| కనకమహల్ | : | సంధ్య |
| వినాయక | : | మూడుముళ్ళబంధం |
| రంగమహల్ | : | మంగళసూత్రం |
| శేషమహల్ | : | రక్తబంధం |
| సుందర్ టాకీస్ | : | పెళ్ళిగోల |
| విజయమహల్ | : | అంగడిబొమ్మ |
| విజయలక్ష్మి | : | సుజాత |

## ధనుర్మాసము

80 డిసెంబరు 16 తేది మొదలు 81 జనవరి 13 తేది వరకు ధనుర్మాసము, పండుగనెల, ప్రాతస్సేవకు ప్రాముఖ్యం.

## మూలకార్తె

డిసెంబరు 16 తేది రాత్రి గం.7-05 ని లకు మూలకార్తె ప్రవేశం. నిర్జలరాశి.

## ముక్కోటి ఏకాదశి

డిసెంబరు 18 తేది గురువారం, ముక్కోటి వైకుంఠ ఏకాదశి.

## డిసెంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 13 శని | షష్ఠి | సా. 6-41 | గం.వ. |
| 14 ఆది | సప్తమి సా. | 5-01 | ,, |
| 15 సోమ | అష్టమి మ. | 3-01 | ,, |
| 16 మంగళ | నవమి మ. | 12-52 | ,, |
| 17 బుధ | దశమి ఉ. | 10-32 | ,, |
| 18 గురు | ఏకాదశి ఉ. | 8-14 | ,, |
| | ద్వాదశి తె. | 5-51 | ,, |
| 19 శుక్ర | త్రయోదశి రా. | 3-34 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి ★




జయించాడు మా జనార్దనుడు
పట్టువదలని విక్రమార్కుడు
ఢిల్లీలో కార్యశూరుడు
సృష్టిలో కారణజన్ముడు

నేటి మా నేదురుమల్లి జనార్ధనరెడ్డి ఘనవిజయం
నిన్నటి అసమ్మతి వర్గీయుల ఘోరపరాజయం!
జనార్దనరెడ్డి జయీభవ! విజయీభవ!!

-జంధ్యం రవీంద్రప్రసాద్.

# లియొనార్డ్ ఉచిత కానుక




1881 సంవత్సరం నుండి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఏకైక రెఫ్రిజిరేటర్

లియొనార్డ్ ఉచిత కానుక

డిసెంబర్ 31 తేదీ వరకు మాత్రమే

500 రూ. విలువజేసే
బ్లూ స్టార్ ఓల్టేజ్ స్టెబిలైజర్
286 లీటర్లు, 165 లీటర్ల
రెఫ్రిజిరేటర్లు కొన్నవారికి మాత్రమే

సేల్స్ అండ్ సర్వీస్

**AIR FRIGE ఏర్ ఫ్రిజ్**

రాధా థియేటర్ ప్రక్కన — నెల్లూరు.

---

అన్ని కంపెనీల అన్ని రకములైన ఏర్ కండిషనర్లు, రెఫ్రిజిరేటర్లు, వాటర్ కూలర్లు, రిపేర్లు మా ప్రత్యేకత.



అజేయుడు

అసమాన కార్యశూరుడు

అసాధారణ ప్రజ్ఞాధురీణుడు

అని మరొకసారి నిరూపించి



విజేతగా
విశిష్ట నేతగా
జిల్లాకు వస్తున్న

భారీ పరిశ్రమల మంత్రి

# శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డికి

ఇవే నా
హార్దిక స్వాగతాభినందనలు



—జక్కా కోదండరామరెడ్డి


Edited Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press. Vbipparajuvari Street, Nellore (A P)